# చిట్టి కథ

- జెన్



## కూతురు

'రోజూ పార్కుకు
బుగ్గ కార్లో వస్తున్నారు.
మీ కొడుకు
కలెక్టరా?'
అడిగాడు తోటి వాకర్.
'కొడుకు కాదు..
కూతురు'
గర్వంగా జవాబిచ్చి
నడక వేగం పెంచాడు
ఆ ఆడపిల్ల తండ్రి.



## ఆరు..

ఆరంకెల జీతం ఉన్నవాడు.
ఆరేండ్లుగా ప్రేమిస్తున్నవాడు.
ఆరునూరైనా ఆ నాన్న ఎంపిక..
మొదటి వరుడికే.
ఇరవై ఆరేండ్ల కూతురి
నోరు నొక్కేశారు!



## పిలుపు

అతను..
'మీరు' నుంచి
'నువ్వు'కు మారాడు.
ఆమె..
'నువ్వు' నుంచి
'మీరు'కు మారింది.
మూడుముళ్ల మహిమ!

## మాట



'నీ భవిష్యత్తు
నీ చేతుల్లోనే ఉంది'
అమ్మానాన్న
తరచూ చెప్పేమాట
గుర్తుకొచ్చింది.
కాబట్టే, అతను..
తన చేతిలో ఉన్న
ఆమె చేతిని వదల్లేదు.



## ఇద్దరూ

'మైగాడ్..
అమ్మ చంపేస్తుంది'
పెళ్లికాని తల్లి..
ఆ తల్లి పొట్టలోని పిల్ల..
ఒకేసారి అనుకున్నారు.
ప్రెగ్నెన్సీ టెస్ట్ పాజిటివ్!